కథ


# దశమ గ్రహం

## -సి.హెచ్.కామేశ్వరి

**లక్ష్మి గదిలో నుంచి తారస్థాయిలో ప్రకాశం అరుపులు వినిపించి వంటింటిలో నుంచి పార్వతమ్మ, వరండాలో నుంచి వెంకట్రావు ఒకేసారి హాలులోకి వచ్చారు.**

''ఛీ...ఛీ... నీలాంటి భార్య దొరకడం నా దురదృష్టం. ఇలాంటి దిక్కుమాలిన దరిద్రపు సంబంధాన్ని అంటగట్టిన మా సూరమ్మత్తను నిలువునా పాతెయ్యాలి. అల్లుడి ముద్దు- ముచ్చటలు తీర్చలేనప్పుడు ఇంతమందిని కన్న మీ అమ్మా బాబులను గన్‌పెట్టి కాల్చేయాలి. ఏదో మోజుపడి వేరే మోటర్ సైకిల్ కొనుక్కుంటాను, ఒక ఇరవై వేలు సర్దండీ! అని మీ నాన్నని అడిగితే 'మాడుమొహం వాడూనూ.' మీ అమ్మ బీదరుపులు. అసలు దరిద్రమంతా నీలోనే ఉంది.'' అని ఎడాపెడా కొడ్తున్న చప్పుడు. పాపం లక్ష్మి ఏడుస్తూనే, ''ఏమండీ! మీకు పుణ్యముంటుంది. మీకసి తీరే వరకూ నన్ను కొట్టండి! చంపండి! అంతేకాని అమ్మనీ, నాన్ననీ అలా అనకండి!'' అని దీనంగా, మెల్లి మెల్లిగా వేడుకుంటోంది.

అవేవీ వినిపించుకోకుండా ''పద! దుస్తులు సర్దు! మనం ఈరోజే వెళ్లిపోతున్నాం. బారసాల లేదు, ఏమీలేదు. మా వాళ్లని ఎవర్నీ రావద్దని ఫోన్ చేసేస్తాను.'' అని వీరంగం ఆడుతున్న ప్రకాశం అప్పుడే వచ్చిన మధుని చూసి తొట్రుపడి అంతలోనే సర్దుకున్నాడు. అదేమీ గమనించని మధు మాత్రం హుషారుగా, ''హాయ్ చినబావా! ఇంకా తయారు కాలేదేమిటి? సంగీత్‌లో టికెట్స్ బుక్ చేశాము కదా! త్వరగా పద. టైమవుతోంది! అన్నట్లు నీకో గుడ్‌న్యూస్ అండ్ గుడ్ గిఫ్ట్. అదేమిటో తెలుసా? నేను ప్లాట్ల బిజినెస్ కూడా చేస్తున్నాను కదా! పదిప్లాట్లు అమ్మినందుకు ఒక ప్లాట్ ఫ్రీ. అది ఈ బావమరిది చంద్రునికో నూలుపోగులా నీ పేరున రిజిస్టర్ చేయిస్తున్నాడు'' అని చెప్పాడు.




ఆ మాట వినగానే ప్రకాశం మొహం వెలిగిపోయింది. పట్టలేని ఆనందంతో ''నువ్వురా, అసలు మనిషంటే! మీ అన్నయ్యలు ఇద్దరూ వేస్ట్! ఒట్టి చవట వెధవలు, బహుశా మీ నాన్న పోలిక వచ్చి ఉంటుంది. కాస్తలో కాస్త మీ అమ్మే నయం! ఆ పోలిక నీకు వచ్చి ఉంటుంది. అసలు నీ మొహం చూసే నాకెన్ని అవమానాలు ఎదురైనా ఓర్చుకుంటున్నాను. అసలు నువ్వు ఆడపిల్లవై ఉంటే, మీ అక్కకి నిన్నే సవతిగా చేసి నాకసి తీర్చుకునే వాణ్ణి'' అని అంటున్న ప్రకాశం మాటలకు అడ్డు తగిలి,

''అబ్బా టైమయి పోతోంది బావా! దారిలో మాట్లాడుకుందాం పదా!'' అంటూ తొందర పెట్టి సినిమాకి లాక్కుపోయాడు మధు.

అప్పటి వరకూ ప్రకాశం ఆడిన దుర్భాషలకి చెవులప్పగించి కంటికి నీరొదుల్తూ ఉన్న లక్ష్మి అక్కడే కూలబడి మౌనంగా రోదించ సాగింది. కూతురిని చూస్తుంటే ఆ తల్లిదండ్రులకి గుండె చెరువైంది. కూతుర్ని దగ్గరకు తీసుకుని ''ఏడవకమ్మా లక్ష్మీ! పచ్చి బాలింత రాలివి! మాడుపోటు వస్తుంది. నా తల్లివి కదూ! ఏనాడూ ఎవర్నీ బాధ పెట్టామో! అల్లుడి చేత ఇన్ని మాటలు తింటున్నాము'' అని బాధగా నిట్టూర్చింది పార్వతమ్మ.

వెంకటరావుకి మాత్రం ఆవేదనతోపాట ఆగ్రహం పెల్లుబికింది.

''ఏడవకుండా చేసేదే ముందే! 'జామాతా: దశమ గ్రహ:' అన్నారు పెద్దలు. అది అక్షరాలా నిజం చేస్తున్నాడు. పెళ్లయిన దగ్గర నుంచీ వీడి కోరికలు తీర్చలేక చస్తున్నాము. కలర్ టీవీ, ఫ్రిజ్, ఎయిర్ కూలర్, అయ్యాయి. ఇంక ఆ మోటర్ సైకిల్ ఒకటి తక్కువైందని కోత పెడుతున్నాడు నికృష్టుడు. డబ్బేమైనా చెట్లకి కాస్తోంది అనుకుంటున్నాడా పింజారీ వెధవ! ఏ బ్యాంకుకైనా కన్నం వేయాలా? వీడికేదిచ్చినా పెద్దల్లుడికి గుర్రు! వీళ్లిద్దరితోనే వేగలేక పోతున్నాను. ఇంక మూడో అల్లుడితో ఎలా వేగాలో? పెళ్లాం మీద చూపిస్తున్నాడు వెధవ - వీడి ప్రతాపాన్ని! ఎందుకులే అని ఊరుకుంటున్నాను. పోలీస్ కంప్లయింట్ బుక్ చేయిస్తే ఉన్న ఉద్యోగం ఊడి ఇంట్లో కూర్చుంటాడు అంట్ల వెధవ!'' ఆగ్రహంగా ఆక్రోశంగా తిట్టిపోశాడు.

''చాల్లెండి! కడుపు చించుకుంటే కాళ్లమీద పడు తుందంటారు. అతణ్ణేం చేసినా బాధ పడేది మన అమ్మాయే! దాని మొహం చూసే అన్నీ సహిం

చాలి'' సర్ది చెప్పింది పా ్వతమ్మ.

అంతవరకూ తల్లి ంద్రుల మాటలు వింటూ దుఃఖాన్ని అదిమి పెడుతున్న లక్ష్మి కొంచెం తేరుకుని ''అమ్మా! ఈ మధు గాడేమిటే! వాడు కష్టపడి సంపాదించుకున్న ఫ్లాట్‌ని బావకిస్తానని చెప్పేశాడు!

అనిపించి ''అమ్మా! అసలు నన్నెందుకు కన్నావమ్మా! నా మూలంగా మీ అందరూ నానా మాటలు పడుతున్నారు. పెద్దవాళ్లన్న విచక్షణ కూడా లేదు. అంతంత చదువవుకున్న అన్నయ్యలనీ, బావనీ, నాన్ననీ అందర్నీ చవటలుగా, వాజమ్మలుగా అంటుంటే నా గుండెకోతగా ఉంటుందమ్మా!'' అని బావురుమంది.




ఇప్పుడు మీ అల్లుడు ఆ మాటే అదిమి పట్టుకుంటాడు. '' అని అందోళనగా అంది.

ఆ మాటకి వెంకట్రావు ''నువ్వేమీ కంగారు పడకమ్మా! నిన్ను సరిగ్గా చూసుకుంటే ఇచ్చినా అందమే! కానీ నిన్ను ఏడిపిస్తూ మమ్మల్ని క్షోభ పెడుతుంటే వాడికీ చిరాకొస్తుంది, అవన్నీ వాళ్ల వాళ్లూ చూసుకుంటారు, లేచి కాస్త ఏదయినా తినమ్మా. పాపిష్టి వాడు. సరిగ్గా భోజనాల దగ్గర మొదలుపెట్టి రెండు గంటల సేపు రాపాడించేశాడు'' అని వరండాలోకి వెళ్లాడు.

తండ్రి మాటలకి కొంచెం ధైర్యం తెచ్చుకున్నా, మనసులో బెంగగానే ఉంది లక్ష్మికి. తన మూలంగా అందరికీ కష్టాలే! అనుకుంటే పుట్టెడు దిగులుగా

''ఊరుకో తల్లీ! ప్రపంచంలో అందరికీ లోకువ ఆడపిల్లనిచ్చిన వాడు. అల్లుడనే సరికి గడ్డి పరక కూడా ఎగురుతుందిట. శాస్త్రం ఉండనే ఉంది.''




అని ఓదార్చింది పార్వతమ్మ.

❑❑❑

సినిమా వదిలారు.

తాము చూసిన సినిమా గురించి చర్చించు కుంటూ థియేటర్ నుంచి బయటకి వస్తున్నారు ప్రకాశం, మధులు. ఒక్కసారి తొక్కిసలాట అయ్యింది. మరుక్షణంలో ప్రకాశం ముందు నడుస్తున్న అమ్మాయి చటుక్కున వెనక్కు తిరిగి ప్రకాశం కాలర్ చేత్తో పట్టుకుని ఎడాపెడా చెంపలు ఛెళ్‌ఛెళ్ మనిపించింది. ఆ హఠాత్పరిణామానికి ప్రకాశం బిత్తరపోయాడు. మధు తెల్లబోయి అంతలో సర్దుకుని ''ఏయ్! ఏమిటిది? ఎందుకని కొడుతున్నారు? ఆగండి'' అని వారిస్తున్న మధుకి కూడా కొన్ని దెబ్బలు తగిలాయి. ఈలోగా కొంతమంది కలుగజేసుకుని విషయం ఏమిటా అని ఆరాతీస్తే తేలిందేమిటంటే, 'ప్రకాశం ఆ అమ్మాయిని తాకరాని చోట్ల తాకి అవమానించాడని' తెలిసి మధు చూసిన చూపులకి అతను తల అడ్డంగా ఆడిస్తూ ఏదో చెప్పబోయాడు. ఎలాగో అతి కష్టం మీద అందరికీ క్షమార్పణలు చెప్పుకుని ప్రకాశాన్ని బైటకి లాక్కు వచ్చి కూల్‌డ్రింక్ తాగించాడు మధు.

ఆ తరువాత జరిగిన సంఘటన నుద్దేశించి ''ఏమిటి బావా! మీ పల్లెటూరు అనుకున్నావా! ఇది సిటీ! ఇక్కడి అమ్మాయిలు చాలా షార్ప్'' అన్నాడు. ఆ మాటలకి తారెత్తిపోయాడు ప్రకాశం.

''ఒరేయ్! నువ్వుకూడా నన్ను అనుమానిస్తావురా! పుట్టిన పిల్లాడి మీదొట్టురా! నేను అటువంటి పనులు ఎప్పుడూ చేయను'' అని వాపోతుంటే ''సరే! ఇప్పుడేమనుకుంటే ఏం లాభం! సినిమాకి వచ్చిన వాళ్లలో మన వీధివాళ్లు కూడా ఉన్నారు. నీ పరువుతోపాటు నా పరువుకూడా పోయింది, పద. ఇంటికి వెళదాము'' అన్నాడు మధు.

''ఒరేయ్! మధూ! ఇక్కడ జరిగినదేదీ ఇంట్లో చెప్పద్దురా! ప్లీజ్!'' వేడికోలుగా అభ్యర్థించాడు ప్రకాశం.

''సరే''నంటూ చిందర వందరగా రేగిపోయిన ప్రకాశం క్రాఫ్ సరిదిద్ది చిరిగిపోయిన షర్ట్‌కి స్టేప్లిపిన్స్ గుచ్చి ''ఇంక పద!'' అంటూ స్కూటర్ స్టార్ట్ చేశాడు మధు. తెగులు తగిలిన కోడిలా మూల్గుతూ తన వెనకాల కూర్చున్న ప్రకాశాన్ని చూస్తే తెగ నవ్వొస్తోంది మధుకి. 'మా బాగా అయింది!' అనుకుంటూ స్కూటర్‌ని పరుగెత్తించాడు.

మరునాడు మధుతో ''మధూ! నిన్న ఫ్లాట్ గురించి చెప్పావు కదా! ఈవేళ చూపిస్తానన్నావు'' గుర్తు చేశాడు ప్రకాశం.

భర్త మాటకి ఆందోళనగా తమ్ముడివైపు చూసింది లక్ష్మి. 'మరేం ఫర్వాలేదన్నట్లు' అక్కగారికో 'లుక్కు' ఇచ్చి ''ఈ వేళేనా? మరి నీ వొళ్లు నొప్పులూ అవీ తగ్గాయా? ఎందుకంటే సిటీకి చాలా దూరం. సాయంకాలానికి కానీ రాలేము'' అన్నాడు హెచ్చరిస్తున్నట్లుగా మధు.

''ఏమీ ఫర్వాలేదు. మళ్లీ ఫంక్షన్ హడావుడి! అందరూ వచ్చేస్తే అస్సలు కుదరదు'' అన్నాడు ప్రకాశం హుషారుగా.

మధు చూపించిన ఫ్లాట్ చాలాబాగా నచ్చింది. పదే పదే మధుని పొగడ్తలతో ముంచెత్తేశాడు. అన్ని పనులూ చూసుకుని తిరిగి ఇంటికి బయల్దేరారు. బయల్దేరిన కాసేపటికే స్కూటర్ ఆగిపోయింది. కాసేపు ప్రయత్నించి ''బావా! ఇక్కడికి దగ్గరలో ఓ మెకానిక్ ఉండాలి. నే వెళ్లి పిలుచుకు వస్తాను. ఇక్కడే ఉండు'' అని మధు వెళ్లాడు.

గంటయింది. రెండు గంటలైంది. అయిదు గంటలైంది. మధు రాలేదు. శీతాకాలం వల్ల చీకట్లు ముసర సాగాయి. క్రితం రోజు తిన్న దెబ్బలకి సల పరం. దానికితోడు నిర్మానుష్యమైన రోడ్డులో తానొక్కడే ఉండలేక చూసిచూసి విసుగెత్తి మెల్లగా స్కూటర్‌ని తోసుకుంటూ సిటీదారి పట్టాడు.

దారిలో ప్రకాశానికి అనుమానం వచ్చింది. 'ఈ మధుగాడు కావాలనే తనని ఇరకాటంలో పెడుతున్నాడేమో' అనిపిస్తోంది. ఎప్పుడూ ఇలా లేదు, ఈసారి ట్రిప్‌లో వచ్చిన వారం రోజులలో మధుగాడితో బైటికి వచ్చినప్పుడల్లా ఏదో గొడవ. వచ్చిన మరునాడు సూపర్ బజార్‌లో ప్రొవిజన్ లిస్ట్ ఇచ్చి ప్యాక్ చేయించమని, ఇప్పుడే వస్తానని చెక్కేశాడు. బిల్ అంతా కలిపి పద్దెనిమిది వందలైంది. అంత డబ్బు తన దగ్గరలేదు. బిల్ కాన్సిల్ చేయమంటే వాళ్లు గొడవ. చివరికి తన మెడలోని చెయిన్ వాళ్ల కిచ్చి మా బావమరిది వచ్చి బిల్ కడతాడు, చెయిన్ ఇచ్చేయమని చెప్పి ఇంటికి చేరాడు. ఆ మరునాడు బిల్లుకట్టి చెయిన్ తెచ్చుకోవడానికి వెడితే, ఎవడో వచ్చి మీ బావమరిదినని చెప్పి బిల్ కట్టి చెయిన్ తీసుకెళ్లాడని చెప్పారు. రెండు తులాల గొలుసు గోవిందా అయిపోయింది. ఊరినుంచి వచ్చిన రోజు నే తన సూట్‌కేస్ మాయం అయిపోయిందని తిట్టుకున్నాడు. ఈసారి ఎందుకిలా అవుతోంది? మధు మరీ ఇంత అన్యాయంగా ఏడిపిస్తాడా? మధు సబ్-ఇన్‌స్పెక్టర్‌గా ఈ మధ్యే జాయిన్ అయ్యాడు. పెద్ద బావమరిది శంకరం లాయర్. తనని వృత్తిరీత్యా విసిగిస్తారు కానీ ఇలా ఎందుకు చేస్తారు? ఛ...ఛ.... అసలేమైందో మధు ఏమైపోయాడో..... అని అందోళన పడుతూ చచ్చీ చెడీ సిటీలోకి వచ్చి మెకానిక్‌కి స్కూటర్ అప్పజెప్పి ఆటోలో ఇల్లు చేరే సరికి మరునాడు ఉదయం ఎనిమిది గంటలైంది.

మధు గురించి అడిగే లోపునే తలమీద కట్టుతో మధు కనిపించాడు. మెకానిక్ కోసం వెడుతుంటే ఎవరో కొట్టి అతని పరుసు, వాచీ పట్టుకు పోతే స్పృహలేని స్థితిలో రాత్రంతా రోడ్డుమీదే ఉన్నాడుట. ఎవరో చూసి స్పృహ తెప్పిస్తే ఎడ్రస్ చెప్పాడుట. వాళ్ళే దిగబెట్టి అప్పుడే వెళ్లారుట. నమ్మలేక

పోయినా ఇంటిల్లిపాదీ చెబుతుంటే నమ్మక తప్ప లేదు. మధు మధ్యమధ్య తనని చూసి నవ్వుతుంటే ఏదో డౌటు వస్తోంది. మరక్షణంలో తనని నెత్తి నెట్టుకుని గౌరవించే బావ మరిదిని అనవసరంగా అనుమానిస్తున్నాడేమో! అనిపిస్తోంది.

ఎలాగూ ఫంక్షన్ అయిపోగానే వెళ్లిపోతాం. ఈ మాత్రం దినికి ఊరికే బైటపడటం దేనికి అని సర్ది చెప్పుకొని బడలికగా మంచం మీద వాలాడు ప్రకాశం.

❑❑❑

ఆ రోజు ప్రకాశం, లక్ష్మిల కలల పంట బారసాల అతి వైభవంగా జరిగింది. అలవాట్లో పొరపాటుగా ప్రకాశానికి మామగారి మీద అలక రానే వచ్చింది. బారసాల పీటలమీద సూటు పెట్టకుండా ప్యాంట్, షర్ట్ పెట్టారని కొడుక్కి రెండు తులాల గొలుసు కాకుండా తులంన్నర గొలుసే పెట్టారనీ, చేతికి మురుగులు చేయించ లేదనీ, నోటికొచ్చినట్లు తిట్ట డం ప్రారంభించి చిందులు తొక్కసాగాడు. అడ్డు చెప్పబోయిన లక్ష్మిని చేయి చేసుకుని భోజనం చేయ కుండా ప్రయాణం కట్టడం మొదలుపెట్టాడు. ప్రకా శం తరుపున వచ్చిన వారు, వెంకట్రావు తరుపున వచ్చిన బంధువులు ఇరుకున పడ్డారు. ఇంటి అల్లుడు తినకుండా వెళ్లిపోతుంటే విందు ఎవరారగించ గలరు? ఎవరెంత నచ్చ చెప్పినా వినకుండా నానా రాద్ధాంతం చేస్తున్న ప్రకాశాన్ని చూసి మధు ఆగ్ర హం అవధులు దాటింది.

''ఆయన తినకపోతే నష్టం లేదు. తినాలని పిస్తే తింటాడు, లేకపోతే లేదు పో. మీరు అందరూ భోజనాలు చేయండి'' అని దగ్గరుండి అందరూ భోజనాలు చేసేలా వ్యవహరించాడు.

తను తప్ప అందరూ తినేశారని తెలిసి ప్రకాశం ఆగ్రహావేశాలతో ఊగిపోయాడు. విచక్షణ కోల్పోయి మామగారినీ, బావ మరుదులనీ నోటికి వచ్చినట్లు తిడుతుంటే వచ్చిన బంధువు లందరూ ఎవరి దారిన వారు జారుకున్నారు. ప్రకాశం అమ్మానాన్నా కూడా ఎంతో నచ్చ చెప్పారు. అయినా వినకుండా రాద్ధాంతం చేస్తున్న అల్లుడి వైఖరికి పార్వతమ్మ వెంకట్రావులు సిగ్గుతో అవమానంతో తల్లడిల్లుతుంటే మధు మరి ఊరుకో లేకపోయాడు.

సీరియస్‌గా ''బావగారూ!'' అని పిలిచాడు. ఏమిటో అని ఆగిన ప్రకాశం చేతిలో ప్రకాశం గొలుసునీ, అతను పోయిందనుకున్న సూట్‌కేస్‌నీ ఇచ్చి ''ఇంక మీరు బయలు దేరండి! మరో అరగంటలో ట్రైన్ ఉంది'' అన్నాడు.

మధు మాటలకి కంగుతిని పోయాయనుకున్నవన్నీ, జరిగిన వన్నీ మధు వల్లే అనీ గ్రహించిన ప్రకాశం కళ్లు ఆగ్రహంతో పెద్దవయ్యాయి. రౌద్రంగా ''నువ్వు, నువ్వు నన్నింత అవమానిస్తావా? సరే. నేనూ చూస్తాను నీ సంగతేమిటో! మీ అక్కని ఇక్కడే పుట్టింట్లో ఉంచుకో!'' అని ఏదేదో అరుస్తున్న ప్రకాశానికి చేత్తో అక్కని చూపిస్తూ,

''చూడండి బావగారూ! మా అక్కని మీ దగ్గరకి పంపించాలో, అక్కర్లేదో మేమే నిర్ణయించుకోవాలి. మీ భార్యని మీరు చూసుకోవడానికి మమ్మల్నందర్నీ బాధ పెట్టే అధికారం మీకు ఎవరిచ్చారు? కాళ్లు కడిగి మీకు జీవితాంతం తోడుగా ఉండేందుకు మా అక్కని కట్నకానుకలతో దానం ఇచ్చిన కన్యా దాతలు మా తల్లిదండ్రులు. తీసుకొన్న దానాన్ని తిరిగి ఇచ్చే ఔదార్యం మీకుంటే అలాగే కానివ్వండి! లేకపోతే అపాత్ర దానం చేశాము అనుకుంటాం.

ఇంత వరకూ మమ్మల్ని మీరు ఎన్ని రకాలుగా బాధలు పెట్టినా ఓర్చుకున్నాము, ఇన్‌డైరెక్ట్‌గా మిమ్మల్ని ఇబ్బంది పెట్టి నా కసి కొంత తీర్చుకున్నాను. ఇంకా డైరెక్టుగా మిమ్మల్ని సాధించాలంటే నా ఉద్యోగం, మా అన్నయ్య లాయర్ వృత్తీ చాలు! మాకు సత్తా లేక కాదు, పౌరుషం లేక కాదు! మీరు చేస్తున్నవన్నీ సహించింది. మా ఇంటి ఆడపడుచు జీవిత భాగస్వామికిచ్చే గౌరవం పోగొట్ట కూడదనే ఊరుకున్నాము.

కట్టుకున్న భార్యను రవ్వంత ప్రేమగా చూసుకోవడానికి మా కుటుంబాన్నంతా సాధిద్దామనుకుంటే మీ మూర్ఖత్వం! నా తల్లిదండ్రులు మీకు ముష్టి వాళ్లు, దరిద్రులు. నా తోడబుట్టిన వారు చవటలు, వాజమ్మలు.

మీకు. కానీ నాకు నా తల్లిదండ్రులు దేవుని ప్రతిరూపాలు. నా తోడబుట్టిన వారు నా కంటిపాపలు. మీకైనా మీ వాళ్లు అంతే కదా! ఎవరికైనా అంతే! అటువంటి మా కంటిపాపని మీ ఇంటి దీపంగా వెలగమని ప్రమిదవంటి మీకు సిరిసంపదలు అనురాగం వంటి తైలంతో మా ఇంటి ఆడపడుచుని వొత్తిగా మలచి వెలిగించి ఇచ్చాము. ఆ జ్యోతి వెలుగుతుంటేనే ఆ ప్రమిదకీ అందులో ఉన్న తైలానికీ విలువ! ఆ జ్యోతి ఆరిపోయినా, కొడిగట్టినా మిగిలేది తిమిరమే. ఇదొక్కటే గుర్తు పెట్టుకోండి. మీ నిర్ణయం ఏదైనా మేమెవరం బాధ పడం! ఇష్టంలేని కాపురం చేయమని మిమ్మల్ని ఎవరూ బలవంత పెట్టరు. ఆ పైన మీ ఇష్టం!'' అని అందరి వేపూ ఓసారి చూసి అవతలకి వెళ్లిపోయాడు మధు.

ఒక్కసారిగా ప్రశాంతత అలముకున్నట్లుగా నిశ్శబ్దంగా అయిపోయింది. 'ఏదైతే అయింది లే!' అన్న నిర్లిప్తత, నైరాశ్యం అందరిలో అలముకుంది. లక్ష్మి మాత్రం భర్త నిర్ణయం కోసం ఎదురు చూస్తోంది. మధు మాట్లాడిన మాటలు ప్రకాశంలో ఏ ఆలోచనలు రేకెత్తిస్తాయో! విచక్షణా జ్ఞానం ఎప్పుడు మేల్కొంటుందో! తన జీవితం ఎలా మలుపు తిరుగుతుందో అని ఆలోచిస్తోంది ఆ ఇంటి ఆడపడుచు.


**రూ. 2,50,000/-ల విలువగల బహుమతులు గెలుపొందండి**

| | | |
|---|---|---|
| 10 | | |
| | 11 | |
| | | 12 |

ప్రత్యేక బహుమతి:
హీరోహోండా
మోటార్‌సైకిల్
(లేదా) ఛేతక్ స్కూటర్
(లేదా) కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 8 | 13 | 6 |
| 7 | 9 | 11 |
| 12 | 5 | 10 |

**కన్సొలేషన్ బహుమతులు:**
మ్యూచువల్ బెనిఫిట్ పథకం ప్రకారం కెమెరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్ట్‌వాచ్

పై నమూనాలో వలె ఇన్‌లాండ్/ఎన్వెలప్‌పై 9 ఖాళీ గడులను గీయండి. 7 నుండి 15 వరకు గల అంకెలను ఉపయోగిస్తూ నిలువుగా, అడ్డముగా, ఏటవాలుగా ఎటు కూడినా మొత్తం 33 వచ్చేలా చూడండి.

ఒక అంకెను ఒక్కసారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను 10 రోజులలోగా ఆర్డినరీ మెయిల్ ద్వారా పంపండి. ముందుగా చేరిన 10 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డెన్ చైన్ బహూకరించబడును.

**SIGMA SALES INDIA (W-4)**
**DALLUPURA**
**DELHI - 110 096**